LVPEI
So that all may see
L V Prasad Eye Institute

పత్రికా ప్రకటన

# ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో కంటి ఇంఫెక్షన్ల ప్రత్యేక కేంద్రానికి మద్దతునిస్తున్న రామోజీ ఫౌండేషన్

*ఎల్విపిఇఐ-రామోజీ ఫౌండేషన్ సెంటర్ ఫర్ ఐ ఇన్ఫెక్షన్స్*

*కంటి ఇన్ఫెక్షన్లు ఉన్న రోగులకు ఎంతో మేలు చేస్తుంది.*

**రామోజీ ఫౌండేషన్** మద్దతుతో, హైదరాబాద్ బంజారాహిల్స్ లోని **ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ**లో వివిధ కంటి ఇన్ఫెక్షన్లు ఉన్న రోగుల చికిత్సకు ఇప్పుడు ఒక ప్రత్యేక కేంద్రం – **రామోజీ ఫౌండేషన్ సెంటర్ ఫర్ ఐ ఇన్ఫెక్షన్స్** ఉన్నది. అంధత్వానికి శుక్లం ప్రధాన కారణం కాగా, భారతదేశం మరియు అనేక ఇతర అభివృద్ధి చెందుతున్న దేశాలలో అంధత్వానికి కంటి వివిధ భాగాలలో రకరకాల జీవులవలన వచ్చే కంటి ఇన్ఫెక్షన్లు మరొక ముఖ్యమైన కారణంగా ఉంటున్నది. వివిధ కంటి ఇన్ఫెక్షన్లు ఉన్న రోగుల త్వరిత రోగనిర్ధారణ మరియు నిర్వహణకు అత్యాధునిక సాంకేతికత కలిగిన ఎల్విపిఇఐ కంటి ఇన్ఫెక్షన్ల రంగంలో ప్రపంచవ్యాప్తంగా ఒక మార్గదర్శక భూమికను నిర్వహిస్తున్నది. రామోజీ గ్రూప్ అధ్యక్షులు మరియు రామోజీ ఫౌండేషన్ స్థాపకులు, శ్రీ రామోజీరావు మద్దతు ఈ రంగంలో ఎల్విపిఇఐ కృషిని మరింత మెరుగుపరచడంలో సహాయపడుతుంది, మరియు అనేకమందికి ప్రయోజనం చేకూరుస్తుంది.

ఒక అధ్యయన ప్రకారం, కార్నియా సంబంధిత తీవ్ర ఇన్ఫెక్షన్ల కారణంగా ప్రతి సంవత్సరం దాదాపు 1.5 మిలియన్ల ప్రజలు చూపు కోల్పోతున్నారు. భారతదేశంవంటి దేశాలలో, పనిచేసేచోట గాయాలు మరియు వ్యవసాయ సంబంధిత గాయాలు ఇన్ఫెక్షనుకు చాలా సాధారణ కారణాలు. వీటి తరువాత పోషకాహార లోపం మరియు హానికరమైన సాంప్రదాయ పద్ధతులు దీనికి కారణాలు. ఈ రోగులలో చాలామంది ఉత్పాదక వయస్సు వర్గానికి (40-60 సంవత్సరాలు) చెందినవారు కావడం కారణంగా, ఇది కుటుంబాల ఆర్థిక భారానికి అదనమవుతున్నది.

గత 18 నెలలలో (జనవరి 2019 – అక్టోబర్ 2021) వివిధరకాల కంటి ఇన్ఫెక్షన్లు (కార్నియా సంబంధిత ఇన్ఫెక్షన్లు, కంటి వెనుకభాగంలో ఇన్ఫెక్షన్లు మరియు బాహ్య పూతలతో సహా) ఉన్న 3800మందికి పైగా రోగులు హైదరాబాద్లోని ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థలో చికిత్స పొందారు. గత సంవత్సరంలో, సంస్థలో జరిగిన మొత్తం కార్నియా మార్పిడులలో 50% కార్నియల్ ఇంఫెక్షన్లకు చికిత్సచేయడానికే జరిగాయి. కోవిడ్-19 మహమ్మారి సమయంలో బ్లాక్ ఫంగస్ (మ్యూకోర్మైకోసిస్) కారణంగా ఒక ప్రత్యేకమైన కంటి ఇన్ఫెక్షన్లు ఆకస్మికంగా పెరిగాయి. దేశమంతటినుంచీ పంపబడిన దాదాపు 500మంది రోగులను ఎల్విపిఇఐ విజయవంతంగా చికిత్స చేయగలిగింది. రోగులలో కంటి ఇన్ఫెక్షన్ల త్వరిత నిర్ధారణ మరియు చికిత్సలో వారి సామర్థ్యాలను

మెరుగుపరచడానికి సంస్థ ఆప్థల్మాలజిస్టులు, మైక్రోబయాలజిస్టులు మరియు ఇతర నేత్ర సంరక్షణా నిపుణులకు సంస్థ అనేక విద్యా మరియు శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తున్నది. ఇన్ఫెక్షన్లపై పరిశోధనా బృందాలకు ఎల్విపిఇఐ నేతృత్వం వహిస్తున్నది, మరియు అనేక అధిక-ప్రభావ సహచరులచే సమీక్షించబడిన అంతర్జాతీయ జర్నల్స్ లో 1000 కి పైగా ప్రచురణలు ప్రచురించబడ్డాయికూడా.

"ఉదార మద్దతును ఇచ్చినందుకు శ్రీ రామోజీరావుగారికి మా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. రోగులలో కంటి ఇన్ఫెక్షన్ల చికిత్స చేయడానికి త్వరిత నిర్ధారణ మరియు తక్కువ ఖర్చు అయ్యే, అత్యల్ప ఛేదన చేసే శస్త్రచికిత్సకై ఆధునిక మాలెక్యులర్ ప్రక్రియలను రూపొందించడంపై మేము కేంద్రీకరిస్తాము. ఎల్విపిఇఐ గ్రామీణ నేత్ర సంరక్షణా వ్యవస్థ కేంద్రాలలో కార్నియా సంబంధిత ఇన్ఫెక్షన్ల పరీక్ష మరియు చికిత్సకై ఒక సమగ్ర ప్రణాళిక ఏర్పాటు చేయబడుతుంది. ఎక్కువగా తెలియని కంటి ఇన్ఫెక్షన్లలో లోతైన పరిశోధన చేయడానికి మరియు నేత్ర సంరక్షణా నిపుణుల సామర్థ్యాన్ని పెంపొందించడానికి మేము అంతర్జాతీయ సంస్థలతో సహకరిస్తాము కూడా," అన్నారు ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ ఎగ్జిక్యూటివ్ అధ్యక్షులు డా ప్రశాంత్ గర్గ్.

**ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ:** 1987 సంవత్సరంలో స్థాపించబడిన, అంధత్వ నివారణకై ప్రపంచ ఆరోగ్య సంస్థ సహకార కేంద్రమయిన ఎల్ వి ప్రసాద్ నేత్ర వైద్య విజ్ఞాన సంస్థ (ఎల్విపిఇఐ) ఒక సమగ్ర నేత్ర ఆరోగ్య సౌకర్యం. తన కార్యనిర్వహణకై ఎల్విపిఇఐలో పది క్రియాశీల విభాగాలున్నాయి – వైద్య సేవలు; విద్య; పరిశోధన; దృష్టి పునరావాసం; గ్రామీణ మరియు సామాజిక నేత్ర ఆరోగ్యం; నేత్రనిధి; అనుకూలవాదన మరియు విధాన ప్రణాళిక; సామర్థ్య నిర్మాణం; ఆవిష్కరణ మరియు ఉత్పాదన అభివృద్ధి. ఎల్విపిఇఐ నేత్ర సంరక్షణా వ్యవస్థలో భారతదేశంలోని తెలంగాణా, ఆంధ్రప్రదేశ్, ఒడిషా మరియు కర్ణాటక రాష్ట్రాలలో విస్తరించిన 236 కేంద్రాలున్నాయి. సమాజంలోని అన్ని వర్గాలకీ సమానమైన మరియు నాణ్యమైన నేత్ర సంరక్షణ అందజేయడం సంస్థ లక్ష్యం.గ్రామాలనుంచి నగరంవరకూ సమాజంలోని అన్ని వర్గాలనూ ఆవరిస్తున్న ఎల్విపిఇఐ ఐదు-శ్రేణుల 'నేత్ర ఆరోగ్య పిరమిడ్' నమూనా ఉన్నతమైన నాణ్యతగల మరియు సమగ్రమైన – నివారణ, చికిత్స మరియు పునరావాసం – నేత్ర సంరక్షణ అందరికీ అందిస్తున్నది. ఇది 3 కోట్ల 21 లక్షలకు పైగా ప్రజలకు సేవచేసింది. అవసరమైన సంరక్షణ క్లిష్టతతో సంబంధంలేకుండా అందులో 50% పూర్తిగా ఉచితం.